జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 5 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 5

ప్రవళిక కుటుంబానికి అండగా ప్రభుత్వం..!

- కోటి రూపాయల భీమా, తల్లికి ఉద్యోగం..!
- ఉస్మానియాలో మంత్రి పొన్నం భావోద్వేగం...
- ప్రవళిక మృతి ఆర్టీసీకి తీరని లోటు..!
- దోషిపై హత్య కేసు.. కఠిన శిక్ష తప్పదు...
- చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు.. ఫిర్యాదు చేయండి, చర్యలు తీసుకుంటాం...
- రవాణా శాఖ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్...



2 లో...





మురసు తుఫాన్ బీభత్సం..

- నీట మునిగిన పంట పొలాలు.. పలు గ్రామాలకు రాక పోకలు బంద్
- వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తిని రక్షించిన ఎస్‌డీ ఆర్ ఎఫ్ బృందాలు..
- మండలంలో పర్యటించిన ఎస్పీ రోహిత్ రాజ్

అతలాకుతలమైన ములకలపల్లి

ములకలపల్లి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): మురసు తుఫాన్ ప్రభావంతో ములకలపల్లి మండలం అతలాకుతలమైంది. మంగళవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మూకమామిడి ప్రాజెక్టు మత్తడి పోస్తుండగా, పలు చెరువులు అలుగులు పారాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చేతికొచ్చిన పత్తి, వరి, అరటి పంటలు నీట మునిగి, కొన్ని చోట్ల వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ములకలపల్లి గన్నేరు చెరువుకు అలుగు పడటంతో సాయిబాబా ఆలయం వద్ద పాల్వంచ–దమ్మపేట ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహించింది. రాజుపేట శివారులోని పాములేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన సైడ్ డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముత్యాలంపాడు శివారులో పాలవాగు ఉధృతికి రహదారి కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాలవాగు, జగన్నాథపురం, సత్యంపేట, మాధారం, పాలవాగు, పాతగంగారం ప్రాంతాల్లోని వాగులు ఉప్పొంగడంతో వంతెనలపై

ముంపు ప్రాంతాల్లో మేయర్ మార్క్ పర్యటన!



పాల్వంచ 8, 42 డివిజన్లలో స్వయంగా రంగంలోకి దిగిన మేయర్ మూడ్ గణేష్

వర్షపు నీటిని తక్షణం మళ్లించే పనులకు దగ్గరుండి పర్యవేక్షణ

- డ్రైన్ల పూడికతీత, అదనపు మోటార్లతో నిలిచిన నీటి తోడివేతకు ఆదేశం
- ప్రజల రక్షణే ధ్యేయం.. వాతావరణం మారేదాకా అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండాలి

అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనుల ముమ్మరం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): వర్షాలు, వరదల వేళ ప్రజల రక్షణే ధ్యేయంగా కొత్తగూడెం నగర పాలక సంస్థ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని నగర మేయర్ మూడ్ గణేష్ స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నీరు నిలిచిన చోట తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం పాల్వంచలోని పలు సమస్యాత్మక ముంపు ప్రాంతాల్లో

మిగతా 2 లో...

సింగరేణిలో మరో బంపర్ గుడ్ న్యూస్



2 లో...

మంత్రికి ఎలాంటి ప్రమేయం లేదు

డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్ 4 – ప్రజా జ్యోతి : రాష్ట్రంలో ప్రజా పాలన అత్యంత పారదర్శకంగా సాగుతోందని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించినట్లు ప్రకటన విడుదల చేసిన ఆమె.. శ్రీజ రైస్ మిల్లు వ్యవహారంతో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రతిపక్షాలు మంత్రిపై, పార్టీపై బురదజల్లుతున్నాయని విమర్శించారు. ఇక మిల్లర్ ఆళ్ల మురళికి సంబంధించిన



అంశం పూర్తిగా ఆయన వ్యక్తిగత వ్యాపార విషయమని, దానికి ప్రభుత్వంతో గానీ, మంత్రితో గానీ లంకె పెట్టడం సరికాదని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై టాస్క్ ఫోర్స్ అధికారులు నిష్పక్షపాతంగా దాడులు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే ఈ తనిఖీలు కూడా జరిగాయని తెలిపారు. తప్పు చేసిన వారు ఎంతటి ఆప్తులైనా మంత్రి పొంగులేటి ఉపేక్షించరని, స్వయంగా మంత్రి పుట్టినరోజు నాడే సదరు మిల్లుపై టాస్క్ ఫోర్స్ అధికారులు రైడ్ చేసి కేసు నమోదు చేయడమే అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనడానికి నిదర్శనమని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, కోర్టు ఆదేశాల ప్రకారమే ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ప్రవళిక కుటుంబానికి అండగా ప్రభుత్వం..!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 4, (ప్రజాజ్యోతి): ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక పార్థివ దేహానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి బుధవారం ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రవళిక తల్లిని పరామర్శించిన మంత్రి, ఆర్టీసీ కుటుంబం ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రవళిక మృతి ఆర్టీసీ కుటుంబానికి తీరని లోటని, ఆమెను కాపాడేందుకు ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేందుకు ప్రయత్నించినా దురదృష్టవశాత్తు ప్రాణాలు కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రవళిక తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం, ఆర్టీసీ నుంచి 10లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం మేరకు బ్యాంకు నుంచి కోటి రూపాయల ప్రమాద భీమా అందుతుందని మంత్రి పొన్నం ప్రకటించారు. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటామని, అయినా కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన బాధను ఎవరూ తీర్చలేరని అన్నారు. ఈ ఘటనలో దోషిపై ఇప్పటికే హత్యాయత్నం కేసు ఉందని, ఇప్పుడు హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగితే సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, నేరుగా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడి చేయడం వల్ల ఒక కుటుంబం రోడ్డున పడిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని, కార్మికుల సంక్షేమం, భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

ముంపు ప్రాంతాల్లో మేయర్ మార్క్ పర్యటన!



(మొదటి పేజీ తరువాయి...)

మేయర్ మూడ్ గణేష్ స్వయంగా పర్యటించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా పాల్వంచ పరిధిలోని 8వ మరియు 42వ డివిజన్లలో రహదారులపై నిలిచిన వర్షపు నీటిని డ్రైన్ల వైపు మళ్లించే పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాన, అంతర్గత రహదారులపై మోకాళ్లలోతు నిలిచే నీరు సమీప మురుగు కాలువల ద్వారా సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టామన్నారు. నగరవాసుల ఇళ్లలోకి నీరు చేరకుండా అదనపు మోటార్లను ఏర్పాటు చేసి నిలిచిన వరద నీటిని తక్షణమే తోడేయాలని పారిశుధ్య విభాగాన్ని ఆజ్ఞాపించారు. నాలాలు, డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను యంత్రాల (జేసీబీ) సాయం తో తక్షణమే తొలగించి పూడికతీత పనులను శరవేగంగా పూర్తి చేయాలని మేయర్ మూడ్ గణేష్ అధికారులను కఠినంగా ఆదేశించారు. వాతావరణం సాధారణ స్థితికి వచ్చే వరకు ఏ ఒక్క అధికారీ క్షేత్రస్థాయిని విడిచి వెళ్లరాదని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వర్షాల వేళ విషజ్వరాలు, అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రతి వీధిలోనూ బ్లీచింగ్ చల్లాలని, దోమల నివారణ మందుల పిచికారీ పనులను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్‌ను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు పడే నగరవాసులకు ప్రతి డివిజన్‌లోనూ సత్వర సహాయం అందించాల్సిన బాధ్యత నగరపాలక యంత్రాంగంపై ఉందన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయానంద్, డిప్యూటీ మేయర్ లలిత, కార్పొరేటర్ జివిఆర్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ బీభత్సం..









(మొదటి పేజీ తరువాయి...)

నుంచి వరద నీరు ప్రవహించింది. తాళ్లపాయి శివారులో పాములేరు వాగు ఉధృతికి పంట పొలాలు నీట మునిగాయి. బూర్గంపాడు–ములకలపల్లి రహదారి కోతకు గురవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తాళ్లపాయి అటవీ ప్రాంతంలోని నసత్ కుంట మత్తడి పోవడంతో పాటు అటవీ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు రావడంతో తాళ్లపాయి పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాలు నీట మునిగాయి. ముంపు ప్రాంత ప్రజలను రింగిరెడ్డి పల్లి లోని పునరావాస కేంద్రాలకు తరలించారు.

వరదలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

మూకమామిడి ప్రాజెక్టు మత్తడి పోస్తుండటంతో మొగలగుప్ప వాగులో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో మూకమామిడి గ్రామానికి చెందిన రాయల మధు తన పంట పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా వరద నీటిలో చిక్కుకుపోయాడు. ప్రాణాలు కాపాడుకునేందుకు సమీపంలోని చెట్టు ఎక్కి సాయం కోసం ఎదురుచూశాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించి వరద ప్రవాహంలో చిక్కుకున్న మధును రెస్క్యూ చేసి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. రెస్క్యూ ను తహశీల్దార్ స్వాతి బిందు, ఎస్సై మధుప్రసాద్ లు పర్యవేక్షించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా తాళ్లపాయి వద్ద పాములేరు వాగు ఉధృతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి , డివిఎస్పీ సతీష్, సిఐ సతీష్ లతో కలిసి వరద పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంత ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు వరద ఉధృతి మరింత పెరిగితే ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. డీడీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి తగ్గే వరకు తాళ్లపాయి నుంచి బూర్గంపాడు వెళ్లే మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు. మండలంలోని పలు చెరువులు, కుంటలు మత్తడి పోస్తుండటంతో వ్యవసాయ భూములు జలమయమయ్యాయి. తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సింగరేణిలో మరో బంపర్ గుడ్ న్యూస్

- **డిస్మిస్ అయిన వారికి తిరిగి ఉద్యోగం..!**
- **గైర్హాజరుతో తొలగించబడ్డారా..? మీకోసం మళ్ళీ తలుపు తెరిచిన సింగరేణి..!**
- **భట్టి చొరవతో 3 ఏళ్ల డిస్మిస్డ్ కార్మికులకు పునర్జన్మ..!**
- **46 ఏళ్లలోపు వారికి మరో ఛాన్స్.. దరఖాస్తుకు చివరి తేదీ నవంబర్ 14..!**
- **కార్మిక కుటుంబాల్లో వెలుగులు.. హైపవర్ కమిటీతో పునఃపరిశీలన!**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 4, (ప్రజాజ్యోతి): సింగరేణి డిస్మిస్డ్ ఉద్యోగుల కుటుంబాల్లో మళ్ళీ వెలుగులు నింపే నిర్ణయం వచ్చింది. గైర్హాజరు కారణంగా ఉద్యోగం కోల్పోయి రోడ్డున పడ్డ వందలాది కుటుంబాలకు సింగరేణి యాజమాన్యం భారీ ఊరట కలిగించింది. 2023 నుంచి 2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. వారిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధులతో సమావేశం సందర్భంగా డిస్మిస్డ్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ప్రజా ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన భట్టి.. వెంటనే పరిశీలించాలని యాజమాన్యాన్ని ఆదేశించడంతో ఈ నిర్ణయం వెలువడింది. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, 01.04.2026 నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయసు ఉండాలని యాజమాన్యం స్పష్టం చేసింది. గత 5 ఏళ్లలో ఏదైనా 2 సంవత్సరాల్లో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి, వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలని సూచించింది. అర్హత కలిగిన వారు తాము చివరగా పనిచేసిన గని / డిపార్ట్ మెంట్ అధిపతికి దరఖాస్తు అందించాలని, చివరి తేదీ 14.11.2026గా నిర్ణయించినట్లు తెలిపింది.

మురుసు తుఫాను బీభత్సం.. అతలాకుతలమైన అన్నపురెడ్డిపల్లి మండలం!

- ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో అస్తవ్యస్తమైన జనజీవనం
- వాగుల ఉధృతితో నిలిచిన రాకపోకలు.. నీట మునిగిన వరి పంటలు
- డ్రైనేజీ లేక కొత్త రహదారిపై నుంచి ఇళ్లలోకి చేరుతున్న వరద నీరు
- విద్యుత్ అంతరాయాల నివారణకు సిబ్బంది నిరంతర కృషి
- ఎస్ఐ విజయసింహా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల భద్రతా చర్యలు
- ప్రజల సమస్యల పరిష్కారానికి రంగంలోకి దిగిన ఉప సర్పంచ్ మరగాని అశోక్





అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):

మురుసు తుఫాను ప్రభావంతో అన్నపురెడ్డిపల్లి మండలం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చిన్నచిన్న వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలకు వెళ్లే రహదారులపైకి వాగు నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు వరి పంటలు వర్షపు నీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ముఖ్యంగా జానకిపురం, రాజపురం గ్రామాల మధ్య ఉన్న చిన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎర్రగుంట నుంచి రాజపురం వెళ్లే రహదారిపై నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే అబ్బుగూడెం నుంచి గుంపెన వెళ్లే రహదారిపైకూడా కాలువ నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగుల ఉధృతి తగ్గే వరకు ప్రజలు అటువైపు వెళ్లకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన సెంట్రల్ లైటింగ్‌తో కూడిన ద్వంద్వ రహదారికి సరైన మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టకపోవడం ప్రస్తుతం ప్రజలకు సమస్యగా మారింది. భారీ వర్షాలకు రహదారి పక్క నుంచి ప్రవహిస్తున్న నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ఇళ్లలోకి వరద నీరు చేరి ముంచెత్తడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారులు నిర్మించినప్పటికీ, వాటికి అనుబంధంగా మురుగునీటి కాలువల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో వర్షాల కారణంగా రహదారులపై పడిపోయిన చెట్ల కొమ్మలు, పేరుకుపోయిన మట్టి తదితర అడ్డంకులను తొలగించేందుకు ఉప సర్పంచ్ మరగాని అశోక్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి స్వయంగా దగ్గరుండి రహదారులపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, పక్కన ఉన్న మురుగునీటి కాలువల్లో నిలిచిపోయిన నీరు సక్రమంగా బయటకు వెళ్లేలా శుభ్రం చేయిస్తున్నారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు.మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ వర్షాల ప్రభావంతో అక్కడక్కడ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నప్పటికీ, విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. మరోవైపు ఎస్ఐ విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అప్రమత్తమై భద్రతా చర్యలు చేపట్టారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో పోలీసులను ఏర్పాటు చేసి, ప్రమాదకరమైన రహదారులపై రాకపోకలను నిలిపివేస్తున్నారు. ప్రజలు వాగులు దాటకుండా ఇరువైపులా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు వాగుల ఉధృతి, మరోవైపు నీట మునిగిన పంటలు, ఇంకోవైపు ఇళ్లలోకి చేరుతున్న వరద నీటితో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ఉప్పొంగి ప్రవహించే వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు





ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వ అండ

- ప్రవళిక మృతిపై ఎస్.కె. ఖదీర్ తీవ్ర దిగ్భ్రాంతి
- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన బాధిత కుటుంబానికి కొండంత ధైర్యం



అశ్వాపురం నవంబర్ 4,ప్రజాజ్యోతి: మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి అత్యంత బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో–ఆప్షన్ సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్.కె. ఖదీర్ ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో చోటుచేసుకున్న విషాద ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రవళిక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం తనను కలచివేసిందన్నారు.ప్రవళిక మృతి ఆమె కుటుంబానికి తీరని లోటని, ముఖ్యంగా తల్లికి తీరని వేదన మిగిల్చిందని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రభుత్వ ప్రకటనతో కుటుంబానికి ఊరట.ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని ఖదీర్ అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసా బాధిత కుటుంబానికి ముఖ్యంగా మృతురాలి తల్లికి కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు.తల్లికి మనోధైర్యం కల్పించాలని ప్రార్థన కన్నకూతురిని కోల్పోయిన తల్లి బాధ వర్ణనాతీతమని, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ఆమెకు ప్రసాదించాలని కోరుకున్నారు. ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబానికి తన సానుభూతిని మరోసారి తెలియజేశారు.

ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ రద్దు

- త్వరలో నూతన కమిటీ ఏర్పాటు-జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర



చర్ల, నవంబర్ 04(ప్రజా జ్యోతి):ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల కమిటీని రద్దుచేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రకటించారు. బుధవారం చర్ల మండలం దేవరపల్లి గ్రామంలో దుమ్ముగూడెం, చర్ల మండల సంఘ సభ్యులు, నాయకులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా సోందె మల్లుదొర మాట్లాడుతూ..ఆదివాసి జాతి సమస్యల పరిష్కారం కోసం సంఘం ద్వారా పనిచేయాలనే ఉద్దేశంతో 2024లో చర్ల మండల ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు.అయితే ప్రస్తుత కమిటీ సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అధిష్ఠానం నిర్ణయాలు లేకుండా సొంత నిర్ణయాలతో కొనసాగుతోందని ఆరోపించారు. సంఘ కట్టుబాట్లకు విలువ ఇవ్వకుండా నిలకడలేని విధానాలతో వ్యవహరిస్తున్న నేపథ్యంలో పాత మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇకపై ఆదివాసి సంక్షేమ పరిషత్ పేరును, సంఘ మండల అధ్యక్షుడి హోదాను లేదా కార్యకర్తల పేర్లను అనధికారికంగా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకునేందుకు బాధ్యులవుతారని హెచ్చరించారు.త్వరలోనే చర్ల మండల ఆదివాసి సంక్షేమ పరిషత్ నూతన కమిటీని ఎన్నుకుని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్యామల గోవిందరాజు, కొమరం నాగరాజు, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షుడు కుర్సం సీతయ్య, కార్యదర్శి తామ లోకేష్, చర్ల మండల కార్యదర్శి కొమరం నరసింహారావు, తెల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కె టి పి ఎస్ 7 వ దశ రీజనల్ కమిటీ రీజినల్ కమిటీ కార్యదర్శిగా అచ్చ కోటిలింగం

- సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వలపు యాకయ్యలు నియామకం



కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ నవంబరు 4,(ప్రజా జ్యోతి)ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327, యూనియన్ 7 వ దశ రీజనల్ కమిటీ కార్యదర్శిగా అచ్చ కోటి లింగం, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వలపు యాకయ్యలు నియమితులయ్యారు, బుధవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరిరువురిని ఎన్నుకున్న అనంతరం బుధవారం యూనియన్ కు చెందిన పలువురు బాధ్యులు పలువురుసిఈ రాంరెడ్డి నీ కలిసి పరిచయ కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏ మజీద్, సాదం రామకృష్ణ, చిరుతాని సాయి బాబు, జాలే కరుణాకర్ రెడ్డి, దానం నరసింహారావు, ఆర్. అప్పారావు, ఎన్.కోటి, డోలు శ్రీనివాస్ , జానీ , షఫీ పాల్గొన్నారు.



ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామన్న సీఎం ప్రకటన హర్షణీయం

- బాధిత కుటుంబానికి భరోసా కల్పించడం అభినందనీయం
- ప్రవళిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు "బ్రహ్మన్న"



అశ్వాపురం నవంబర్ 4,ప్రజా జ్యోతి :మణుగూరు ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గుండ్ల ప్రవళిక మృతి పట్ల తుళ్లూరి బ్రహ్మన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణ సమయంలో చోటుచేసుకున్నదురదృష్టకర ఘటనలో తీవ్రంగా గాయప డి హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ప్రవళిక మృ తి చెందడం తనను కలచివేసిందని అ న్నారు. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని, ముఖ్యంగా కన్నతల్లికి ఈ విషాదం భరించలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ప్రకటనతో కుటుంబానికి ధైర్యంప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రిప్రకటించడం హర్షణీయమని బ్రహ్మన్న పేర్కొన్నారు.కష్టకాలంలో బాధితకుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించడం వారికి కొంత ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.

ప్రవళిక తల్లికి ప్రగాఢ సానుభూతి...ప్రవళికను కోల్పోయిన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె తల్లికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించాలని కోరారు. ప్రవళిక తల్లి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు బ్రహ్మన్న తెలిపారు.

గుండె సమస్యతో బాధపడుతున్న నెల రోజుల బాబు

- బాబుకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత ... వైద్యం కోసం రూ.10 వేల అందజేత

భద్రాచలం, నవంబర్ 4 (ప్రజా జ్యోతి) గుండెసంబంధితసమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల రోజుల చిన్నారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది.భద్రాచలం పట్టణానికి చెందిన బట్టు ఆకాంక్ష నెల రోజుల కుమారుడు గుండె సమస్య తో బాధ పడుతుండగా,నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ వెంటనే స్పందించింది. చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించింది.ఈమేరకు హైదరాబాద్ లోనిఫౌండేషన్ కార్యాలయంలో చిన్నారి తండ్రికి రూ.10 వేల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచి చిన్నారి వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు

మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రసాదాల విక్రయ హక్కులకు బహిరంగ వేలం

- నవంబర్ 5న బహిరంగ వేలం.. మూడు రకాల హక్కులకు అవకాశం



అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని వివిధ విక్రయ హక్కులకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవస్థాన కార్యాలయంలో వేలంపాటలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.కార్తీక మాసం నెల రోజుల పాటు అనగా నవంబర్ 10వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు లడ్డూ, పులిహోర విక్రయ హక్కుకు రూ.5,000, కొబ్బరికాయల విక్రయ హక్కుకు రూ.5,000, భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పల విక్రయ హక్కుకు రూ.2,000 చొప్పున ముందస్తు ధరావతు నిర్ణయించారు.ఆసక్తి గల వ్యాపారులు నిర్ణీత ధరావతు మొత్తాన్ని చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని అధికారులు సూచించారు. వేలంపాటలకు సంబంధించిన పూర్తి వివరాలకు దేవస్థాన మేనేజర్‌ను 9885183520 సంప్రదించాలని తెలిపారు.

రైతులకు ఉసురు మిగిల్చిన "మురసు" తుఫాన్

- పాల్వంచలో మురసు తుఫాన్ బీభత్సం
- దంతెలబోరులో 34 ఎకరాల్లోషనేల కొరిగిన వరి పంట









కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ / నవంబర్ 4,(ప్రజా జ్యోతి)

మాయదారి మురసు తుఫాన్ ఒక్కసారిగా గా వచ్చి రైతులకు ఉసురు మిగిల్చి చేతికొచ్చిన పంటలను నేలపాలు చేసింది, గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నభారీ వర్షానికి పాల్వంచ మండల పరిధిలోని దంతెల బోరు ఎస్సీ కాలనీలో 34 ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది, తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి, ఈదురుగాలులకు వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నట్లు పలువురు రైతులు తెలిపారు, గ్రామ పరిధిలోని పలు వ్యవసాయ పొలాల్లో వరి పంట నేలకొరిగి వర్షపు నీటిలో మునిగిపోవడంతో తీవ్ర నష్టం వాటిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, దంతెల బోరు గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వర్లు కు చెందిన తొమ్మిది ఎకరాలు, ,పండుగ నారాయణ కు చెందిన ఆరు ఎకరాలు ,పొందు రోశయ్య కు చెందిన 10 ఎకరాలు, బండ్ల రోశయ్య కు చెందిన ఒక ఎకరం ,బర్ల బాబుకు చెందిన ఒక ఎకరం ,బర్ల అచ్చయ్యకు చెందిన రెండు ఎకరాలు, చెక్క వాసు కు చెందిన ఒక ఎకరం ,తమ్ముళ్ల వెంకటేశ్వర్లకు చెందిన ఒక ఎకరం, కారుమంచి వెంకటేశ్వర్లు కు చెందిన ఒక ఎకరం బుసిపాక వెంకటేశ్వర్లు కు చెందిన రెండు ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు రైతులు వాపోయారు ,ఈ సందర్భంగా మొత్తం 34 ఎకరాలలో వరి పంట నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు , పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు తుఫాన్ కారణంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ నేపథ్యంలో బాధిత రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించినట్లు తెలిసింది, పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్ట వివరాలను సేకరించి నివేదిక అందించాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు సమాచారం! సంబంధిత అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని బాధ్యత రైతులు కోరుతున్నారు.

శిథిలావస్థలో ప్రహరీ గోడ కూలి ఆస్తి నష్టం

- మిగిలిన గోడను పూర్తిగా తొలగించాలి
- సర్పంచ్ పూనెం కృష్ణకు బాధిత కుటుంబ సభ్యుల వినతి





భద్రాచలం, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన పాత ప్రహరీ గోడ కొంతభాగం కూలిపోవడంతో ఆస్తి నష్టం సంభవించింది. మిగిలిన గోడ కూడా ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు సర్పంచ్ పూనెం కృష్ణను కలిసి ప్రమాదకరంగా ఉన్న మిగిలిన గోడను పూర్తిగా తొలగించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందుగానే స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రైతు మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ పిలుపు



భద్రాచలం, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): అఖిల భారత రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని, నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఇంటికో మనిషితరలిరావాలనిసీపీఎం రాష్ట్రకమిటీసభ్యుడు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఢిల్లీలో రైతులు సాగించిన పోరాటంలో అఖిల భారత రైతు సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై రైతు మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.మహాసభల విజయవంతం కోసం ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, నవంబర్ 15న నల్లగొండలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, అనంతరం భారీ రైతు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువతీ యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల అండ

- దశదిశ కర్మలకు బియ్యం, చికెన్ వితరణ



ఆళ్ళపల్లి.నవంబర్ 4(ప్రజా జ్యోతి)మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో గత నెల 27న తాటి చెట్టు పై నుంచి కిందపడి మృతి చెందిన గీత కార్మికుడు కోతి యాదగిరి కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణులు అండగా నిలిచాయి.మృతుడునమస్తే తెలంగాణ పత్రిక విలేకరి కోతి చంద్రశేఖర్ తండ్రి కావడంతో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశదిశ కర్మల నిమిత్తం బీఆర్ఎస్ శ్రేణులు ఒక క్వింటా బియ్యం అందించగా, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి 50 కేజీల చికెన్ ను వితరణగా అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, ఉపాధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ కొమరం హనుమంతరావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, కోపరేటివ్ చైర్మన్ గొగ్గల రామయ్య, మాజీ ఎంపీటీసీ కల్తీ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బాబా, గొగ్గల లక్ష్మయ్య, కొమరం సతీష్, వార్డు మెంబర్ వెంకట కృష్ణంరాజు. మాజీ సర్పంచులు శంకర్ బాబు, నరసింహారావు, శ్రీనుబాబు, అంజయ్య, సాంబయ్య, సుధాకర్, రాంబాబు, నరేష్, సమ్మయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

- ఖాళీగా ఉన్న మెజిస్ట్రేట్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలి
- హైకోర్టు న్యాయ మూర్తులకు బార్ అసోసియేషన్ ప్రతి నిధుల వినతి



భద్రాచలం, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయడంతో పాటు, ఖాళీగా ఉన్న ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధి బృందం తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తులకు విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ కె. సృజన, ములుగు జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్‌లను మర్యాదపూర్వ కంగా కలిసి వినతిపత్రాలు సమర్పిం చారు.ఈ సందర్భంగా భద్రాచలం ఏ జెన్సీ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా గిరిజ నులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన ఇబ్బందులను వివరించారు. న్యాయ మూర్తుల బదిలీల నేపథ్యంలో ఫస్ట్‌క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ పోస్టు ఖాళీగా ఉండటంతో క్రిమినల్ కేసుల విచార ణకు ఆటంకం కలుగుతోందని తెలిపా రు. ఈ పోస్టును వెంటనే భర్తీ చేయాల ని కోరారు.భద్రాచలం కోర్టులో ప్రస్తు తం 2,422 క్రిమినల్ కేసులు పెండిం గ్‌లో ఉన్నాయని, వీటిలో ఐపీసీ, బీఎ న్ఎస్, చెక్ బౌన్స్, మహిళలపై నేరాలు, ఎక్సైజ్, ఎన్‌డీపీఎస్ కేసులు ఉన్నాయ ని వివరించారు. సెషన్స్ కోర్టు లేకపోవ డంతో చర్ల, దుమ్ముగూడెం, వెంకటా పురం, మణుగూరు, పినపాక తదితర సుదూర ప్రాంతాల గిరిజనులు ప్రాథ మిక విచారణలు, బెయిల్ దరఖాస్తుల కోసం 100 నుంచి 200 కిలోమీటర్ల దూరంలోని కొత్తగూడెం, ఖమ్మం కో ర్టులకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. రాజ్యాంగంలోని 21వ అధికరణం కల్పించిన సత్వర న్యాయ హక్కును పరిరక్షించేందుకు భద్రాచలంలో అద నపు సెషన్స్ కోర్టును మంజూరు చేయా లని కోరారు. అలాగే ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఫస్ట్ క్లాస్ జుడీషి యల్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారా యణకు ప్రత్యేక వినతిపత్రం అందజే శారు. ఈ వినతులపై న్యాయమూర్తు లు సానుకూలంగా స్పందించినట్లు ప్ర తినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొ డాలి శ్రీనివాసన్, హైకోర్టు న్యాయవా దులు పి.వి. కృష్ణమాచారి, బార్ కౌన్సి ల్ ఆఫ్ తెలంగాణ సభ్యుడు ఎక్కడ మం డడపు శ్రీనివాసరావు, నల్లమోతు రా ము, దాగం ఆదినారాయణ, ముత్యాల ప్రవీణ్ తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజలకు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ సూచన

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



భద్రాచలం, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): భద్రాచలం నియోజకవర్గ పరిధిలో కురుస్తున్నభారీవర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి రావులపల్లి రాంప్రసాద్, సీనియర్ నాయకులు మానే రామకృష్ణసూచించారు.భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ముఖ్యంగా ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. ప్రమాదకర ప్రాం తాలకు వెళ్లి ఫొటోలు, వీడియోలు తీసే ప్రయత్నం చేయడం కూడా విరమిం చుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వా లని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వర్ష పరిస్థితులను పర్య వేక్షించాలని కోరారు. వర్షాల వల్ల ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా నియోజకవ ర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అవసరమైన సహాయ సహకా రాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ వర్షాకాల భద్రతా సూచ నలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని వారు కోరారు.

అధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలలో దెబ్బతిన్న వరి

- మొక్కజొన్న పంటలను పరిశీలించిన డి ఏ ఓ
- 16 వందల ఎకరాల్లో మినిమ పంట-15 వందల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు అంచనా వేసిన
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) మురసు తుఫాను ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సంరక్షించుకు నేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తగూడెం మండలం సుజాతనగర్ గ్రామంలో నేలకొరిగిన వరి పంట పొలాలను చైతన్య రెడ్డి, కొత్తగూడెం వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ), సుజాతనగర్ మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని, వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడు



తూ, వరి పంట నేలకొరిగిన ప్రాంతాల్లో పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే బయటకు పంపించాలని సూచించారు. నీరు ఎక్కువ సమయం నిల్వ ఉండ కుండా మురుగు కాలువల ద్వారా నీటిని తొలగించాలని తెలిపారు. వరి కంకులు తడిసి ధాన్యం మొలకెత్తే పరిస్థితి ఉన్నచోట ఒక ట్యాంకు నీటిలో 100 గ్రాముల ఉప్పు కలిపి పిచికారీ చేయడం ద్వారా మొలకలు రాకుండా నివారించవచ్చని అన్నారు.మిరప పంట సాగు చేస్తున్నరైతులు భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నేలకొరిగిన మొక్కలను తిరిగి నిలబెట్టి కర్రలు లేదా ఇతర ఆధారాలతో కట్టుకోవాలని సూచించారు. మొక్కల మొదళ్ల వద్ద మట్టిని ఎగదోసి మొక్కలు పడిపోకుండా చూడాలని, చేలల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన పారుదల సౌక ర్యాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అధిక తేమ కారణంగా తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉన్నందున పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వ్యవ సాయ శాఖ అధికారుల సలహా మేరకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేప ట్టాలని సూచించారు.జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు రూపొందించినట్లు బాబురావు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 1600 ఎకరాల్లో మినుము పంట, 1,500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలిస్తూ వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులు పంటల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన సాంకేతిక సలహాల కోసం సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించా లని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.

బియ్యం విక్రయించే దుకాణాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

- దుకాణాల ఎదుట ధరల పట్టిక ఆధారంగా వినియోగదారు లకు విక్రయించాలి
- అదనపు కలెక్టర్ వేణుగోపాల్_ సివిల్ సప్లై అధికారులు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) హైదరాబాద్ సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో వివిధ బియ్యం విక్రయించే దుకాణాల ను అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, కొత్తగూడెం సివిల్ సప్లై డిఎం. ఎండి డి శంకర్ రావు, త్రినాథ్ బాబు మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం కు చెందిన సివిల్ సప్లై అధికారులు బుధవారం బియ్యం విక్రయించే షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు ప్రతి దుకాణం ముందు ధరల పట్టికను పెట్టి అట్టి పట్టికలో నిర్ణయించిన ధరల ప్రకారం విని యోగదారులకూ విక్రయించే విధముగా ఉండాలని దుకాణ యజమానులను ఆదేశించారు, ధరల పట్టికను లేకుండా వినియోగదారులకు బియ్యం విక్ర యిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం 6A కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ,ఆదే విధముగా వినియోగదారులు కూడా ఎవరైనా బియ్యం దుకాణాదారులు అధిక ధరలకు విక్రయించి నట్లు అయితే సివిల్ సప్లైస్ అధి కారుల కు పిర్యాదు చేయాలన్నారు, అదేవిధంగా జిల్లలోనీ మిగత రైస్ దుకా ణదారులు అందరు కూడా ధరల పట్టికను ఏర్పాటు చేసి, ఆయా ధరల ప్రకారం విక్రయించవలసినదిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికా రులు జి ప్రభాకర్ ,జి రాజులు, ఎం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



మురుసు తుఫాను- రైతుల పాలిట శాపం

- పత్తి మిర్చి వరి అన్ని పంటలకు నష్టపరిహారాన్ని వర్తింప చేయాలి
- క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించాలని సేవలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శివ నాయక్



లక్ష్మీదేవి పల్లి , నవంబర్ 4, ప్రజా జ్యోతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మురుసు తుఫాన్ ప్రభావం వలన చేతికి వచ్చిన పత్తి, వరి, మిర్చి పంటలు తీ వ్రంగా నష్టానికి గురయ్యా యి. తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్ట పోయారు. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే తు ఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన పంటలపై వెం టనే వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయిం చి, నష్టపోయిన ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వం ద్వారా తగిన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ తెలిపారు రైతు ను ఆదుకోకపోతే రాజ్యం ఉండదు. రైతులను ఆదు కోవడం ప్రభుత్వ బాధ్యత అని ఈ తుపాను వల్ల వరి మిర్చి పత్తి అన్ని రకాల పంటలు ఈ అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులకు వెంటనే రైతు పంట నష్టం గుర్తించి నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.